'అలాంటిదేమి లేదే!'

'కాసేపు కళ్ళుమూసుకుని పడుకో. అదే తగ్గిపోతుంది. మీ పెద్దవదిమందిగా. వెళ్ళి అడుగు ఏం సలహా చెపుతుందో!'

'పెద్దవారు మీరున్నారుగా! మీ సలహా కంటె మంచిది చెప్ప గలవా!' కాత్యాయని వెంటనే అందుకుంది.

'మా అమ్మకు కూడా సలహా చెప్పగలదానివనే, నీ దగ్గరకు వెళ్ళ మంటోంది' యమున వ్యాఖ్యానించింది.

'నా సలహాలు విన్నవాళ్లు సుఖంగా కాపరాలు చేస్తూనే వున్నారు.

'చూశావా అమ్మ చూశావా! ఏమంటుందో!' యమున గొంతులో గీరవచ్చింది.

పరమేశ్వరి ఉగ్రరూపం దాల్చింది. ఆ సమయంలో ఏం చేసేదో, ఏమనేదో ఆమెకే తెలీదు. అయితే ఏం? సనత్ అప్పుడే వచ్చి వున్నాడు. అక్కసంతా లోపల లోపల అణచుకుని, ఆవేశాన్ని చంపుకుని, చరచర కొడుకు దగ్గరకు వచ్చింది.

'విన్నావుట్రా! నీ పెళ్లాం ఎంత మాటందో!'

'ఏమన్న దేమిటి?'

'ఏదైనా అంటుంది. నీ వత్తాసు చూసుకుని '

'ఇంక నాకు చెప్పటం ఎందుకు? '

'అదేనా నీ సమాధానం '

'ఇంతకంటే కావాలంటే చెపుతాను '

'చేతకాని వాడివయిపోయావురా. ఒట్టి దద్దమ్మవయి పోయినావు పెళ్ళానికి ఇంత దాసుడవయి పోతావని అనుకోలేదు, కల్లోకూడా'.

'ఆ కష్టనష్టాలు నాకే కదుటే, నీ కెందుకు ఉక్రోషం '

'నువ్వు నెత్తిన ఎక్కించుకో ఏమన్నా చేసుకో. నా కెందుకు? యమునను అంటానికి దానికేమి హక్కుంది?'

'యమున కున్న హక్కే!'

'దానివోట్లో నాలిక వుందా! అదేమన్నా ఒకళ్లననే మనిషా! తనతీళ్ల అట్లా అయిపోయిందికదా అని నిత్యమూ కుళ్ళిపోతూ అది ఓమూల అఘోరిస్తూ వుంటే. నువ్వుకూడా దాన్నంటా వేమిటి?'

'నే నేమన్నానని ఇప్పుడు! మననోరు మంచిదయితే అవతలవారు నోరు కూడా మంచిదవుతుంది! '

'తల్లిదగ్గరేనా ఈ మాటలు '

'దీంట్లో దూషణేమీ లేదే! '

'అవును అంతా భూషణేలే! '

సనత్ కోరచూపు చూసి చర్రున వెళ్లిపోయాడు.

'ఇక వాణ్నన్నా ప్రయోజనం ఏమీలేదు. దానికుంది ఉన్న పొగరంతా. మగవాడు ఏదైనా అంటేమాత్రం, ఇంటికోడలు. అదేనాతీరు! ఇంతకీ నువ్వు చేశావు. ప్రతిదానికి పోనీలే పోనీలే అంటూ ఇంతవరకు తెచ్చిపెట్టావు ' యమున సాధిస్తోంది.

'నేనేం చేశానని నన్నంటావు ? మాటంటే సమాధానం చెప్పటం చేతకాదు! చూడవే అమ్మా అంటూ నాదగ్గరకు వస్తావు చీటికిమాటికి, నీకు నోట్లో నాలికలేదు. అదన్న మాటకు సమాధానం చెప్పలేవు. అందరి నోళ్ళల్లోనూ నేనా నలగటం? ఈ సారినుంచి నాదగ్గరకురా చెపుతాను ' పరమేశ్వరి రౌద్రంగా కూతురివంక చూసింది.

'తప్పుతుందా మరి?'

'తప్పుతుందంటే తప్పనే తప్పుతుంది ఎందుకు తప్పదేమిటి?...'

'నువ్వు మాట్లాడేదేమీ నాకు అర్థం కావటం లేదు'

'మీరు ఇంతఇదిగా మెత్తబడిపోతారని నేను ఎన్నడూ అనుకో లేదు'

'ఇక నీతో వాగ్వివాదం పెట్టుకుంటే లాభం లేదు. నీఉద్దేశం ఏమిటో కచ్చితంగా చెప్పేసెయ్యి. తర్వాత నేను చేసేదేమిటో చేస్తాను '

'మీరు చేసేదేమిటో చేస్తే ఇక నేను చెప్పటం కూడా ఎందుకు మళ్ళీ! '

'అట్లా అయితే ఊరుకో, ఇంకా చెప్పటం కూడా ఎందుకు?'

'సరే అట్లాగే నోరు నొక్కుకుని కూర్చుంటా లెండి!'

'అమ్మా చిన్న వదిన కళ్ళు తెరిచిందే !' జ్యోతి చప్పున వస్తూ వస్తూ ఆగిపోయింది తండ్రిని చూసి.

'ఏమయిందేమిటి! ' ఈశ్వరయ్య ఆశ్చర్యంగా కూతురివంక చూశాడు. 'ఏంలేదు. ఏంలేదు.' అంటూ వెనక్కు తగ్గిపోయింది జ్యోతి.

కళ్ళు తెరవంగానే భర్త ఎదురుగా వచ్చి నిలబడ్డట్లు అనిపించింది కస్తూరికి. కళ్ళు గట్టిగా తుడుచుకుని చూసింది. అంతా తన భ్రమ. అయితే యేం. రేపు తన భర్తవస్తున్నాడు.ఎట్లావుంటాడో,ఆయన వస్తున్నాడంటేనే శరీరం గజ గజలాడిపోతోంది. ఇక నిజంగా ఆయనమూర్తి ఎదుట ప్రత్యక్షమవుతే ఉండబట్టగలదా! విపరీతంగా ఆలోచించుకుంటోంది. ఆలోచించు

కొన్ని కొద్దీ, భయమేస్తోంది. అంతపిరికిగా ఉన్న సమయంలో ధైర్యం ఇవ్వగల ఔదార్యం ఎవరిలో ఉంది! అక్కయ్య చాలామంచిది. అక్కయ్యతో చెపితే, ఏమంటుందో! జ్యోతి ఎవ్వరితో నూ చెప్పవద్దన్నది. ఎట్లాగు! కస్తూరి తెగ మధనపడుతోంది. ఏదైనా గాని, తాను అక్కతో చెప్పని విషయంలేదు. ఆమె తనదగ్గర దాచినసంగతి లేదు. ఇది మాత్రం ఎందుకు చెప్పకూడదు అనుకుంది. జ్యోతి ఏమైనా అనుకోనీ, నేను అక్కయ్యకు చెప్పితీరుతాను. అనే దృఢనిశ్చయంతో కాత్యాయని దగ్గరకు వెళ్ళింది. కాత్యాయని కస్తూరిని చూసి క్షణంలో త్రుళ్ళిపడింది. "పాపం కలలో కనిపించగానే ఇంతగా కలవరపడిపోయింది. నిజంగానే వస్తున్నాడంటే ఎంత సంతోషపడుతుందో చెప్పేసేస్తాను. ఎట్లాగైనా ఏదో రకంగా తనభర్త వస్తున్నాడనే భావం కలిగింది. అది నిజమే అని చెప్పి ఆమె మనస్సు శాంతింపచేస్తాను." అని కాత్యాయని అనుకుంటోంది. కస్తూరి ఒకటి రెండు అడుగులు లేసిందో వేదో, కాత్యాయని ఆప్యాయంగా 'కస్తూరీ' అని పిలిచింది.

'అక్కా!...' అన్నది. గొంతులో గీరవచ్చింది. కాత్యాయని, బుజంమీద చెయ్యి వేసిదగ్గరకు తీసుకుంది కస్తూరిని.

'నీకల నిజమే:...'అన్నది ముక్తసరిగా. కస్తూరి తలవంచుకుంది.

'నిజంగానే కస్తూరీ!...నిజంగానే...మరిది రేపు వస్తున్నాడు...' అన్నది ఎంతో ఉద్వేగంతో.

కస్తూరి వంచిన తల ఎత్తలేదు. ఈ వార్త విని ప్రత్యేకంగా ఏ పశ్న వెయ్యనూలేదు. 'కస్తూరీ విన్నే!...' మళ్ళీ పిలిచింది.

'అక్కా!...'అని తలెత్తింది కస్తూరి.

వుంది. కళ్లార్పకండా అటాగే చూస్తున్నాడు. ఎవరివంక చూస్తున్నాడో ఎవరికీ అర్థం కావటంలేదు. ప్రక్కనే నిలబడివున్న సనత్‌కు ఎటూ తోచటంలేదు.

'అబ్బాయి !' అంటూ ఆవురుమంది పర మేశ్వరి.

'అమ్మా !' అంటూ చప్పున కాళ్ల మీదపడ్డాడు కుమారస్వామి.

ఇప్పటికి గాని, ఎవరిప్రాణాలు వాళ్లకు చేరుకోలేదు. అందరి ఆవేశాలూ చల్లారి నట్లయినాయి, కస్తూరికి అసలు మనస్సులో మనస్సులేదు. నిలబడిందన్న మాటే గాని చైతన్య రహితంగా వుండిపోయింది. భర్త నోటి వెంబడి ఆకా స్త మాట వినంగానే ఆమె ప్రాణాలు కుదటపడ్డాయి. అవును, నిజమే. పూర్తిగా తగ్గిపోయినట్లే అనుకున్నారు.

'వదినా !' అక్కయా!...జ్యోతి...నాన్నా!...క స్తూ రి...నా కస్తూరి నువ్విక్కడున్నావా! నా కోసం నిరీక్షిస్తూ ఊర్మిళలాగ ఇక్కడ ఉండిపోయినావా కస్తూరి'...అంటూ కుమారసామి దగ్గరగా వెళ్ళబోతున్నాడు.

'ముందర కాళ్లూ చేతులు కడుక్కోరా!...' అంటూ సపత్ చెయ్యి పట్టుకున్నాడు.

'నా ఇంట్లో నాకు మర్యాదలు అక్కర్లేదు. ముందర నా కస్తూరిని చూడనీ! నన్ను చూసి భయపడుతున్నావా! ఎంత పిచ్చిదానివి. నాకు పిచ్చి నయమయిపోయింది. ఇక నీకు పట్టుకుందన్న మాట ! 'వెర్రిగా చాల సేపు నవ్వాడు కుమారస్వామి.

ఎవరికి వారు భయపడిపోయి అట్లాగే స్వసానాలో నిలబడి పోయారు. చలనంలేదు. ఆ సమయంలో కస్తూరిని ఏంచేస్తాడో అని

పర మేశ్వరి ఏదో అందుకో బోతుంటే, 'ఇంతకీ నువ్వు చేశావు ఇదంతా. అసలు నువ్వు కొంపలోంచి పోతే సగం పీడ విరగడయి పోతుంది.' తల్లిని ఉరిమి ఉరిమి చూస్తున్నాడు.

తల్లీ, కూతురూ ఇద్దరు చప్పున తప్పుకున్నారే కాని, లేకపోతే చేతిలో గ్లాసు వాళ్ళ మొహాన ముద్ర వేశేదే!'

సనత్ కూడా చెడ్డ భయపడిపోయాడు, ఈశ్వరయ్యకు ఎటూ తోచటంలేధు. తానే కలగ చేసుకుని,'భోజనాలముందర ఇవన్నీ ఎందుకురా? ముందర అన్నం తిను' అన్నాడు.

'నువ్వు నాకేమీ సలహాలు చెప్పక్కర్లా' కస్సుమన్నాడు కుమార్.

ఒకరి మొహాలు ఒకరు చూసుకొని తలలు వంచేసుకున్నారు.

అతనంటే ఇంట్లో అంతా హడలుగా వుంది. ఎవ్వరూ ఏమీ మాట్లాడటంలేదు. దగ్గరకు రావటానికి భయంగా వుంది. ఇంట్లో సింహం వచ్చి కూర్చున్నట్లుంది. ఎవ్వరూ కూడా పెదిమ కదల్చటానికి విల్లేదు. నోరెత్తటానికి వీల్లేదు. ఎదురుమాట చెప్పటానికి ఎవ్వరూ సాహసించటం లేదు. నరికేస్తాను. చంపేస్తాను. ఇవే మాటలు. మెదులుతే చాలు మీద పడి మింగేస్తాడేమోనని హడలిపోతున్నారు. ఇక పిచ్చి తగ్గిందేముంది అనుకుంటున్నారు.

'నాకు మీరందరూ కూడా రాక్షసుల్లాగ కనిపిస్తున్నారు, నిజంగా మీరు మానవులు కారు, మానవరూపంలోని రాక్షసులు, ఇది నిజం నేను ఇవ్వాల్టినుంచి నిజమే చెపుతాను కాచుకోండి' కుమారస్వామి హుంకరిస్తు న్నాడు.

నిజంగానే ఆనాడు నాకు పిచ్చిఎత్తింది. ఈ పిచ్చి నా శరీరంలో లోపంచేత కాదు, నా మనస్సు ఇదయి కాదు. ఈ కొంపలో అగం చూడలేక. పిచ్చిఎత్తినమాట నిజమే! కనుకనే నేను నిలవదొక్కుకోలేకపోయాను. ఇవన్నీ భరించలేకపోయాను. మతి చలించినట్లయింది. నిజంగా పిచ్చిఅని ఆసుపత్రిలో పారేశారు. నాకు పిచ్చిలేదని అక్కడ చెపితే అందరూ నవ్వుతారు. ఎవ్వరూ నమ్మరు. ఎందుచేతనో ఆపేరు రానే వచ్చింది. ఈ మిషతోనైనా ఇంటిని చక్కపెడదామని నేను ప్రయత్నం చేస్తున్నాను... ఒకటి సఫలమయింది. ఇక రెండోది చూడాలి. ఇక్కడ పాతుకుకూర్చున్న యమునను అత్తారింటికి పంపించేశాను. నేను ఈవేషం వెయ్యకపోతే యమున ఈ జీవితంలో కాపరం చేసేది కాదు. చెయ్యనిచ్చే వాళ్లుకారు. ఇంకా రెండుమూడున్నాయి. నేను పిచ్చివాడులాగానే నటిస్తాను. మాట్లాడతాను. ఏమైనా వికృతంగా పనులుచేసినా గాభరాపడక. తెలిసిందా? ఈ విషయము ఇంకోళ్లకు తెలీకూడదు. జాగ్రత్త.ఏమాత్రం పైకిపొక్కినా అన్నీ చెడిపోతాయి. నిన్ను చూస్తుంటే నాకు చెడ్డ జాలేస్తోంది. ఏం చెయ్యను చెప్పు. నిన్ను ఇంకా భయపెట్టదలుచుకోలేదు. నేను వచ్చి నప్పటి నుంచి చెపుదామనుకున్నా కూడా, సమయం రాక ఊరుకున్నాను. నీకేవిధమైన భయంలేదు అర్థమయిందా?' కస్తూరిని గట్టిగా హృదయానికి హత్తుకున్నాడు.

అప్పటికిగాని కస్తూరికి ఒక విధంగా ధైర్యంరాలేదు. తనను విడిచిపెట్టి, తనభర్త వెళ్ళిపోయినప్పుడు ఆమె మనస్సు ఏవిధంగావుందో ఊహించటం కష్టం. మొద్దుబారిపోయింది. నోటమాట లేదు. కళ్ళ నీళ్లు లేవు ఏమో! తాను కాపరానికి వచ్చింది. వచ్చిన కొద్దిరోజులకే ఇంట్లో పరిస్థితులు అర్థమయిపోయినాయి. తనవాళ్ళని ఎవర్నికూడా అనుకోటానికి

ర్యంగా వుంది. తన భర్తను ఆనాడు పిచ్చివాడని నలుగురు కలిసి తీసుకు పోయినప్పుడు తనకేమీ తెలీలేదు. మళ్లీ తానుకూడా యీ ప్రపంచంలో ఒక మనిషిలాగ సంచరిస్తానని అనుకోలేదు. యీ నాడు భర్త యింటికి వచ్చినతర్వాత అతని ప్రవర్తన చూచినతర్వాత కూడ, నిజంగా పిచ్చనే భావించింది కాని! ఈమాదిరి అని ఎట్లా అనుకోగలదు. తనభర్త అసలు విషయం చెప్పేశాడు. అప్పటి మనిషికాదు, పూర్తిగా మారిపోయాడు. తనకు నిబ్బరమైన మనస్సుంది. తాను మెత్తగా వుంటే ఏం లాభంలేదని గ్రహించినట్టున్నాడు. ఈ మిషతో ఈ ఇల్లు చక్కబరుస్తే. అంతకంటె కావలసిం దేముంది!—అనుకుంటోంది కస్తూరి.

తలుపులు ఫెడేలుమని తెరుచుకున్నాయి. భయంకరంగా కుమార స్వామి గదిలోంచి బైటకు వస్తున్నాడు. మంచందగ్గరగా ముద్దయి కూర్చుంది కస్తూరి. కాత్యాయని గబగబ కస్తూరిదగ్గరకు వెళ్ళబోయింది. అతను కోరచూపు చూశాడు. చప్పున వెనక్కు తగ్గింది.

'నాన్న నీ దగ్గర డబ్బెంతుంది చెప్పు? నిలవేశాడు. ఈశ్వ రయ్య గుడ్లు అప్పచెప్పి నిలబడిపోయాడు.

'పొద్దున్నె డబ్బు సంగతెందుకురా మొహం కడుక్కోవోయి' పరమేశ్వరి కాస్తంత చనువు చేసుకుంది.

'ఎవరైనా అడ్డం వచ్చారంటే నా ఒళ్లు నాకు తెలీదు. ముందరే చెపుతున్నా' హుంకరించాడు.

'అట్లా నుంచుంటారేమిటండి! ఓమూల మీద మీదకు వస్తుంటేను, పారిపొండి' కేక పెట్టింది పరమేశ్వరి.

'నే పరుగెత్తలే ననుకున్నావా?'

